క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

ఉరవకొండ: వజ్రకరూరు మండలంలోని కొన కొండ్లలో ఉన్న ఎమ్మెల్సీ స్వగృహంలో ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు సోమవారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అందించారు. ఉరవకొండ మండలం బూదగవి గ్రామానికి బసన్నగౌడ్‌కు రూ.26వేలు, విడపన కల్లుకు చెందిన శీనాకు 1.30లక్షలు, కణేకల్లు మండలం గెనిగేర గ్రామానికి చెందిన కిరణ్‌కు మార్‌రెడ్డికి రూ.లక్ష చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని రోగులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవడం గొప్ప విషయన్నారు. కార్యక్రమంలో కరకముక్కల ఎంపీటీసీ మల్లికార్జున, రాము రెడ్డి, శ్రీలేఖ పాల్గొన్నారు.

హెల్త్ యూనిట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సోమవారం హెల్త్ యూనిట్ ఏర్పాటుకు అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఆర్అండ్‌బీ ఈఈ ప్రసాద్‌రెడ్డి, సర్పంచు మోనాలిసా, ఉపసర్పంచు మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు శంకర్‌రెడ్డి, జేఈ కావ్య, వైద్యాధికారులు తేజస్వి, సర్ధార్‌వలి తదితరులు ఆస్పత్రిలో పర్యటించారు. ఆర్అండ్‌బీ అధికారులు మాట్లాడుతూ హెల్త్‌యూనిట్ ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. ఆ నిధులతో అదనపు భవనం, ల్యాబ్, డెలివరీ రూం తదితర వాటిని నిర్మిస్తామన్నారు.

నిస్వార్థ సేవకుడు ఫాదర్ ఫెర్రర్



మాట్లాడుతున్న ఆర్డీటీ మహిళా విభాగం డైరెక్టర్ విశాలా ఫెర్రర్

కుందుర్పి: నిస్వార్థ సేవకుడు విన్సెంట్ ఫాదర్ ఫెర్రర్ అని ఆసంస్థ మహిళా విభాగం డైరెక్టర్ విశాలా ఫెర్రర్ అన్నారు.సోమవారం స్థానిక ఫాదర్ ఫెర్రర్ ఆలయంలో కంబదూరు, కుందుర్పి మండల పేదలతో కలసి ఫెర్రర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఫెర్రర్ కల్యాణమంటపానికి మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికాంత్, రమణ రూ.1.20లక్షల విలువ చేసే సామగ్రిని విశాలా ఫెర్రర్‌కు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు వైబీ ఓబయ్య, జెడ్పీ మాజీ సభ్యుడు రాజగోపాల్, బి.మల్లిఖార్జున, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కంబదూరు: ఫాదర్ ఫెర్రర్ 1 వర్ధంతి కార్యక్రమాలు సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించారు.

ఎంఈఓల బాధ్యతల స్వీకరణ

రాయదుర్గంటౌన్/వజ్రకరూరు: రాయదుర్గం మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ-2)గా వెంకటరమేష్ సోమవారం విద్యాశాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అలాగే వజ్రకరూరు మండల ఎంఈఓ(2)గా యు.తిమ్మప్ప నియమితులయ్యారు.

ఈసీగా సూర్యనారాయణరెడ్డి

వజ్రకరూరు: ఉపాధి హామీ పథకం మండల ఈసీగా సూర్యనారాయణరెడ్డి నియమితులయ్యారు. పెద్దపప్పూరు ఈసీగా పనిచేస్తున్న ఆయన ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న ఈసీ ప్రభాకర్‌ను గుంతకల్లు మండలానికి బదిలీ చేశారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎంపీడీఓ విజయలలితను ఈసీ మర్యాదపూర్వకంగా కలిశారు.

సచివాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు

కళ్యాణదుర్గం: సచివాలయంలో రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించినట్లు కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ రామ్మోహన్ తెలిపారు. మండలంలోని బోయిలపల్లి సచివాలయంలో సోమవారం రిజిస్ట్రేషన్ సేవలు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థలాలు, భూములను రిజిస్ట్రేషన్ చేసి పత్రాలను అందజేశారు. ప్రజలు సచివాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు జైపాల్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పరామర్శ



బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ప్రణయ్ రెడ్డి

కూడేరు: మండలంలోని అరవకూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత చిన్న మలోబులు గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జ్ ప్రణయ్ కుమార్‌రెడ్డి తదితరులు చిన్నమలోబులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ దేవా, వైఎస్సార్ సీపీ నేతలు ఉన్నారు.

ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగాలి

- ప్రభుత్వ విప్ కాపు, మాజీ ఎమ్మెల్యే విశ్వ
- ఘనంగా జగనన్న ఆణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవం



రాయదుర్గం: ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అవార్డు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



బెళుగుప్ప: దుద్దేకుంటలో ప్రశంసాపత్రాలను అందజేస్తున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం: ప్రపంచాన్ని శాసించేస్థాయికి మన విద్యార్థులు ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని, దీన్ని దృష్టిలో ఉంచుకునే అంతర్జాతీయ స్థాయిలో గ్లోబల్ చదువులకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. పట్టణంలోని మోడల్‌స్కూల్‌లో సోమవారం 'జగనన్న ఆణిముత్యాలు' నియోజకవర్గ స్థాయి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, కమిషనర్ దివాకర్‌రెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ ఆర్‌బీ హేమలత, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, ఎంఈఓ నాగమణి, ప్రిన్సిల్ వెంకటేశ్వర్లుతో కలసి విప్ జ్యోతి ప్రజ్వలన చేపట్టి, సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పది, ఇంటర్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు మెరిట్ సర్టిఫికేట్, మెడల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గౌని లావణ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ కాపు మాట్లాడారు.. విద్యను ప్రోత్సహించేందుకే జగనన్న ఆణిముత్యాలకు సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. పేదల తలరాత మార్చేది చదువుతోనే సాధ్యమని గుర్తించి విద్యరంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ, 14 ఏళ్ల పాటు సీఎం అని చెప్పుకునే చంద్రబాబు హయాంలో విద్య రంగం ఎలా ఉండేది? ఈ నాలుగేళ్ల జగన్ పాలనలో ఉండే వ్యత్యాసాన్ని గుర్తించాలన్నారు. అనంతరం పదో తరగతిలో ప్రతిభ కనబరచిన ఎం.వెంకటేశ్, ఎం.జగదీష్, భరత్‌కుమార్, ఇంటర్‌లో ప్రతిభకనబరిచిన పి.బిందుశ్రీ, పి.అభిమున్నీష, అమృత, దాసరి నిఖిల్, జ్యోతికి అవార్డులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలీబాషా, గుమ్మఘట్ట జెడ్పీటీసీ మహేష్, ఎంపీపీ భవాని, పట్టణ కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే జీవితంలో సమూల మార్పులు

గుమ్మఘట్ట: విద్యతోనే జీవితంలో సమూల మార్పులు వస్తాయని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే గురుకుల పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో వసతులను మెరుగుపరిచారన్నారు. పదోతరగతిలో ప్రతిభ చూపిన జి.భూమిక, కె. అర్చనకు ప్రశంసాపత్రాలతో పాటు,మెడల్‌ను అందించి అభినందించారు. అనంతరం రాయలసీమ మన ముద్దబిడ్డ మన జగనన్న అనే పాటకు విద్యార్థినిలు చేసిన నృత్యం పలువురిని ఆకర్షించింది. అలాగే ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు కె. సంజన, అనుష్కను అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, ఎంపీటీసీ సభ్యురాలు మారెక్క, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ రాధమ్మ, వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కృష్ణమీనన్, చిత్రశేఖరప్ప, అనంతరెడ్డి, ఖాజాహుస్సేన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థను బంగారు బాట పట్టించారు

బెళుగుప్ప: విద్యావ్యవస్థను బంగారుబాట పట్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యాభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభను చూపిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమాన్ని సోమవారం దుద్దేకుంటలో ఎంఈఓ మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పాల్గొని సర్పంచ్ రత్నమ్మ, ఎంపీపీ పెద్దన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులుతో కలసి ఆణిముత్యాల ప్రోత్సాహకాల నగదు, ప్రశంసా పత్రాలు మెడల్స్‌ను విద్యార్థులకు పంపిణి చేశారు. మండలవ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో మొదటి మూడు స్థానాల్లో ఉత్తమ ప్రతిభ చూపిన 36 మంది విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను పంపిణి చేశా మని ఎంఈఓ పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే మా ట్లాడుతూ నాడు -నేడు కార్యక్రమంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలను మార్చారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్‌పీరా, ఎంపీడీఓ రామచంద్ర, జెడ్పీటీసీ మమ త, నాయకులు త్రిలోక్‌రెడ్డి, పీసీ కమిటీ చైర్మన్లు రామన్న, హనుమంతు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే అభివృద్ధి

ఉరవకొండ: చదువుతోనే అభివృద్ధి సాధ్యమని అధికారలు, ప్రజాప్రతినిధులు అన్నారు. మండలంలోని రాకెట్ల ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా సోమవారం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి అశోక్ పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన చందు, ప్రణీత, వంశీవర్ధన్‌కు పురస్కారాలు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం చలపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్: మండలంలోని మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్‌లో ప్రతిభ కనపరచి జగనన్న ఆణిముత్యాలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సతీష్, సర్పంచ్ సిద్దార్థ, వైస్ సర్పంచ్ లాలెప్ప, ఎంపీటీసీ సుధాకర్ ప్రతిభ కనబరచిన మానస, జ్ఞానేశ్వరి, గాయత్రికి చెక్కులు, మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు వాలానాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూడేరు: పదవ తరగతిలో ప్రతిభ చూపిన మండలంలోని మరుట్ల-2 కాలనీ హైస్కూల్ విద్యార్థులకు సోమవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం కింద నగదు ప్రోత్సహకాలు పంపిణీ చేశారు. అంజలి, తలారి కావ్యశ్రీ, ఇర్ఫాన్ అక్రమ్, ఫరీదాలు ప్రతిభ చూపినట్లు హెచ్ఎం లాల ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ శాంతి భూషణ్,ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని గడేకల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన పదోతరగతి విద్యార్థులు గుమ్మనూర్ ఇందు, గోవర్ధన్‌రెడ్డి, గీతమ్మను 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో భాగంగా నగదును,ప్రసంశా పత్రం,మెడల్‌తో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కరణం పుష్పావతి, హెచ్ఎం మనోహర్ రావు, సర్పంచు సుశీల, ఎంపీటీసీ ఓబుళేసు, మాజీ సర్పంచులు మేకల పంపాపతి, కరణం భీంరెడ్డి, ఉప సర్పంచు రాము, నాయకులు కురుబ లింగన్న, పెద్ద వన్నూరు స్వామి, పాఠశాల కమిటీ చైర్మన్ రాముడు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

వజ్రకరూరు: మండల కేంద్రంలోని కేవీ జెడ్పీ ఉన్నతపాఠశాలలో జగనన్న అణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా టెన్త్ ఫలితాల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం, పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు మోనాలిసా, ఎంఈఓ ఎర్రిస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకుడు నల్లబోతుల రాజు, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

శెట్టూరు: మండలంలోని శెట్టూరు మోడల్ స్కూల్, ములకలేడు ఉన్నత పాఠశాలలో జగనన్న అణిముత్యాలు అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్, ఎంపీపీ లక్ష్మీదేవి, సచివాలయాల మండల కన్వీనర్ తీన్మార్ తిమ్మరాజు, ప్రిన్సిపాల్ గాయత్రి, వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, హరినాథ రెడ్డి, రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కంబదూరు: మండలంలోని పాళ్లూరు ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రోత్సాహకాలను అందించారు. ప్రతిభ చూపిన విద్యార్థులు జ్యోత్స్న, ప్రజ్వల్, శిరీషకు సర్పంచ్ లక్ష్మీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు బోయ కిష్టప్పలు నగదు అందించారు. ఆ నగదును విద్యార్థులు తిరిగి పాఠశాలకు వితరణ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు నరసింహులు తెలిపారు.

మాయమాటలకు కేరాఫ్ చంద్రబాబు



గుమ్మఘట్ట: సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి



బెళుగుప్ప: దుద్దేకుంటలో సంక్షేమ బుక్‌లెట్ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

రాయదుర్గం: రాష్ట్రంలో మాయమాటలకు కేరాఫ్ అడ్రస్ టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. డి హీరేహాళ్ మండలంలోని హొసగుడ్డంలో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు, అధికారులు, వలంటీర్లతో కలసి వెళ్లి ఈ నాలుగేళ్లలో చేకూర్చిన లబ్ధిపై ఇంటింటా వివరిస్తూ సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. విప్ మాట్లాడుతూ అధికార పీఠం కోసం పిల్లనిచ్చిన సొంత మామనే వెన్నుపోటు పొడిచిన ద్రోహి చంద్రబాబు అని మండిపడ్డారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు కాలవ శ్రీనివాసుల సెల్ఫీల భాగోతంపై ప్రజలు నిలదీయాలన్నారు. ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలందించే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసకుందామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎం.వన్నూర్‌స్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ల తిమ్మారెడ్డి, తహసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డీటీ బసవకుమార్, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, హొసగుడ్డం వైఎస్సార్‌సీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు...... నిరుపేదలకు వరాలు

గుమ్మఘట్ట: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమపథకాల వల్ల నిరుపేదలకు వరాలుగా మారాయని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని గుమ్మఘట్టలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలను చూసిన కేంద్ర ప్రభుత్వం మెచ్చుకుంటుంటే చంద్రబాబు, ఆ పార్టీ నేతలు కడుపుమంటతో రగిలిపోతున్నారని విమర్శించారు. జగనన్న పదికాలాల పాటు సీఎంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పీఎస్ మహేష్, ఎంపీపీ భవాని, ఎంపీటీసీ సభ్యురాలు మారెక్క, తహసీల్దార్ బ్రహ్మయ్య, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, కాంట్రాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీలు గోవింద, ఈరన్న, గోనబావి ప్రతాప్‌రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు నాగిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చిత్రశేఖరప్ప, నాయకులు అనంతరెడ్డి, గోల్డ్ ఘని, పాఠశాల కమిటీ చైర్మెన్ మల్లికార్జున, ఖాజాహుస్సేన్, రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్

బెళుగుప్ప: రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టించి సంక్షేమ పథకాల సారథిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని ఉరవకొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని దుద్దేకుంటలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ రత్నమ్మ, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జెడ్పీటీసీ సభ్యురాలు మమత తదితరులు ఘన స్వాగతం పలికారు. స్థానిక మర్రితాతస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఫాదర్ ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలను కొనియాడుతూ మహిళలు సీఎం చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, వైకేపీ ఏపీఎం ఆంజనేయులు, సీసీ రాధమ్మతో కలసి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని దళితవాడలోని కాలనీలో ఇంటింటికీ వెళ్లి సంక్షమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు సీఎంగా ఆశీర్వదించి అండగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్ పీరా, ఎంపీడీఓ రామచంద్ర, ఎంఈఓ మల్లారెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, ఉప సర్పంచ్ హైమావతి, మాజీ సర్పంచ్‌లు బ్రహ్మానందరెడ్డి, వైసీ ఎర్రిస్వామి, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సి.హనుమంతురాయుడు, నాయకులు త్రిలోక్‌రెడ్డి, పుల్లయ్యగారి హనుమంతురాయుడు, తిమ్మారెడ్డి, నామాల హనుమంతురాయుడు, దుబ్బా బాస్కర్‌రెడ్డి, రామాంజనేయులు, పీసీ కమిటీ చైర్మన్లు రామన్న, హనుమంతు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జేఈ బాధ్యతల స్వీకరణ

కణేకల్లు: కణేకల్లు ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శీనానాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న జేఈ శ్రీనివాసులు కూడేరుకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో కళ్యాణదుర్గంలో పని చేస్తున్న శీనానాయక్‌ను జిల్లా అధికారులు నియమించారు. అలాగూ పంచాయితీరాజ్ జేఈగా జగదీష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న చెంచయ్య నంద్యాలకు బదిలీపై వెళ్లారు. దీంతో బొమ్మనహాళ్‌లో పీఆర్ జేఈగా పనిచేస్తున్న జగదీష్‌ను ఇన్‌చార్జ్ జేఈగా నియమించారు.

కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించండి

ఉరవకొండ రూరల్: మండలంలోని ప్రతి ఇంటినీ సందర్శించి కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ వెంకటేష్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫి, సీహెచ్ఓ నాగరంగయ్య, సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు పలువురు హాజరు

కళ్యాణదుర్గం: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు జయం పురుషోత్తం అంత్యక్రియలు సోమవారం జరిగాయి. వివిధ ప్రాంతాల నుంచి వైఎస్సార్‌సీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన పలువురు నాయకులు హాజరై మృతదేహానికి నివాళులర్పిచారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆదివారం రాత్రి మృతదేహానికి నివాళులర్పించారు. అంత్యక్రియలకు టీడీపీ మాజీఎంపీ జేసీ దివాకర్ రెడ్డి హాజరై నివాళులర్పించారు.

వివాదాస్పద స్థల పరిశీలన

కుందుర్పి: స్థానిక రెవెన్యూ కార్యాలయం సమీపంలో కృష్ణమ్మ గుట్ట వద్ద సర్వే నెంబర్ 226లో ఉన్న 10 సెంట్ల వివాదాస్పద స్థలాన్ని సోమవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ నిశాంత్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమారి, టౌన్, రూరల్ సీఐలు తేజోమూర్తి, శ్రీనివాసులు పరిశీలించారు. గతంలో పనిచేసిన రెవెన్యూ అధికారులు ఆ స్థలంలో మండల వికలాంగుల సంఘానికి, ప్రైవేటు వ్యక్తులకు డూప్లికేట్ పొజిషన్లు ఇవ్వడంతో ఎనిమిదేళ్లుగా స్థల సమస్య వివాదాస్పదంగా మారింది. ఇరువర్గాల వారు కోర్టులకు వెళ్లడంతో గతంలో ఇచ్చిన పొజిషన్లను ఆర్డీఓ రద్దు చేశారు. కాగా ఆదివారం సావిత్రమ్మ అనే మహిళ కుటుంబీకులు ఆ స్థలంలో కొట్టం వేయడంతో స్థల సమస్య మరింత వివాదాస్పదమైంది. దీంతో ఆర్డీఓ పోలీసుల సాయంతో అక్రమ కట్టడాలను తొలగించారు. ఆ స్థలం ప్రభుత్వ ఆధీనంలో ఉందని, జాయింట్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చేవరకూ కట్టడాలు చేపట్టరాదని ఆర్డీఓ సూచించారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బొమ్మనహాళ్: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నాణ్యంగా, రుచికరంగా అందించాలని సర్పంచ్ యోగేశ్వరరెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని శ్రీధరఘట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

నేడు కంటి వైద్య శిబిరం

వజ్రకరూరు: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉదయం 8 గంటలకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, ఖోఖో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.భీమిరెడ్డి సహకారంతో సుశీల నేత్రాలయ మె టర్నటీ హాస్పిటల్(కర్నూలు)వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు ఉప సర్పంచు మధుసూదన్‌రెడ్డి, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి సోమవారం తెలిపారు. వైద్య శిబిరాన్ని మండలవాసులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

జగనన్న సురక్ష పథకం పకడ్బందీగా నిర్వహించాలి

గుమ్మఘట్ట/బ్రహ్మసముద్రం/కూడేరు/వజ్రకరూరు: ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్షా పథకాన్ని అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ నరసింహమూర్తి,తహసీల్దార్ బ్రహ్మయ్య సూచించారు. గుమ్మఘట్ట మండలపరిషత్ కార్యాలయంలో వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లు, వీఆర్వోలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమపథకాలు అందేలా కృషి చేయాలన్నారు. అలాగే బ్రహ్మసముద్రం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎస్.దాసానాయక్ , తహసీల్దార్ బాలకిషన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బందికి జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈఓఆర్‌డీ వెంకట్‌నాయుడు, ఆర్ఐ నాగిరెడ్డి, ఏఓ నందకిశో పాల్గొన్నారు. కూడేరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ శేషారెడ్డి, ఎంపీడీఓ ఎంకే బాషా, పంచాయతీ కార్యదర్శులు ,వీఆర్వోలు, వెల్ఫేర్,డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. అలాగే వజ్రకరూరు మండలంలోని చాబాల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష పథకంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సోమశేఖర్‌రెడ్డి, సర్పంచు మల్లెల జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న విద్యా కానుక' కిట్ల పంపిణీ

కూడేరు: మండలంలోని మరుట్ల-3వ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు జగనన్న విదా కానుక కిట్లు పంపిణీ చేశారు.స్కూల్ కమిటీ చైర్మన్ రామాంజజనేయులు, హెచ్ఎం శ్రీరాములు నాయక్, స్కూల్ కమిటీ సభ్యుడు బాలకృష్ణ, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పశు బీమాను సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న డాక్టర్ సుబ్రహ్మణ్యం

కళ్యాణదుర్గం రూరల్: వైఎస్సార్ పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాడి రైతులకు జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. పశు బీమా పథకంపై కళ్యాణదుర్గం మండలం నారాయణపురంలో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బీమా చేయించిన పశువులు మృత్యువాత పడితే రైతు నష్టపోకుండా పరిహారం అందుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ పాడి రైతులు, బియ్యం కార్డు కలిగిన రైతులు లబ్ధిదారు వాటా కింద మూడేళ్ల కాల వ్యవధికి గాను రూ.384 ప్రీమియం చెల్లిస్తే రూ.30 వేలు, నాటి పశువులకు సంబంధించి రూ.192 ప్రీమియం చెల్లిస్తే రూ.15 వేలు పరిహారం వర్తిస్తుందన్నారు. అలాగే ఒక్కో గొర్రె లేదా మేకకు సంబంధించి ఏడాదికి రూ.36, రెండేళ్లకు రూ.54, మూడేళ్లకు రూ.75 చొప్పున ప్రీమియం చెల్లిస్తే రూ. 6 వేలు బీమా వర్తిస్తుందన్నారు. పథకం లబ్ధి కోసం సంబంధిత ఆర్‌బీకే కేంద్రాలను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీ శ్రీనివాసగుప్తా, ఉరవకొండ ఏడీ వెంకటేశులు, కంబదూరు ఏడీ నాగలింగేశ్వరరెడ్డి, వింపీటీసీ సభ్యుడు సతీష్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

గుమ్మఘట్ట: గత ఎన్నికల్లో టీడీపీకి అనుకూలంగా పనిచేయలేదని ఎస్సీ కాలనీవాసులపై సర్పంచ్ కక్ష కట్టారు. కాలనీకి తాగునీరు వెళ్లకుండా కుయుక్తులు పన్నారు. దీంతో కాలనీవాసులకు తాగునీటి కష్టాలు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని ఎస్సీ కాలనీవాసులు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి వద్ద విన్నవించారు. మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో గుమ్మఘట్టలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు తాగునీటి సమస్యను ఏకరువుపెట్టారు. మూడు రోజుల్లో సమస్య పరిష్కరించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీతను విప్ ఆదేశించారు.

అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టకు విరాళం

కళ్యాణదుర్గం: మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్టకు రిటైర్డ్ హెడ్‌మాస్టర్ తగ్గుపర్తి వనూరప్ప, లక్ష్మీదేవమ్మ కుమారుడు వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రవి రూ.50 వేలు విరాళమిచ్చారు. జై భీమ్ పూలే యూత్ ఫెడరేషన్ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో నగదు అందజేశారు. కార్యక్రమంలో నారాయణస్వామి, వన్నూరుస్వామి, దానకర్ణ, గోపాల్, ఎర్రిస్వామి, ఆంజనేయ, ఉమేష్, మధు, హరికృష్ణ, రాజు, రామాంజనేయులు పాల్గొన్నారు.

ఆయూష్, యోగా పట్టణంగా తీర్చిదిద్దుదాం

ఉరవకొండ: సంపూర్ణ ఆయూష్, యోగా పట్టణంగా ఉరవకొండను తీర్చిదిద్దడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆదిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీఓ చంద్రమౌళి, ఎస్ఐ వెంకటస్వామి, ఎంపీపీ చందాచంద్రమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఈఓ గౌస్‌సాహెబ్ తెలిపారు. సోమవారం స్థానిక మేజర్ పంచాయతీ కార్యాలయంలో యోగా డే కరపత్రాలను యోగా గురువులు వెంకట్, ఓబుళేసు గురూజీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.

వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి

రాయదుర్గం: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంక్షేమ సారథులు వలంటీర్లని సర్పంచులు నసీమాభేగమ్, జొజ్జన్న అన్నారు. రాయదుర్గం మండలంలోని వేపరాల రెవెన్యూ క్లస్టర్ పరిధిలోని వేపరాల, కెంచానపల్లి, కాశీపురం గ్రామాలకు చెందిన వలంటీర్లను సోమవారం స్థానిక సచివాలయం వద్ద కో-ఆప్షన్ సభ్యుడు దిలావర్ బాషాతో కలసి సన్మానించారు.

చర్యలు తీసుకోవాలి

బెళుగుప్ప: మండలంలోని దుద్దేకుంట గ్రామానికి చెందిన మహిళా సంఘాల్లో ఉన్నతి పథకంతో పాటు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కుటుంబసభ్యుల పేర్లతో రుణాలను పొంది తిరిగి చెల్లించకుండా సంఘాల అభ్యున్నతిని టీడీపీ సానుభూతిపరులు అడ్డుకుంటున్నారని సంఘాల సభ్యులు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డికి వినతి పత్రం అందించారు. సమస్యపై వైకేపీ ఏపీఎం ఆంజనేయులు, సీసీ రాదమ్మలతో పాటు ఎస్ఐ రామకృష్ణయ్యలకు అక్కడిక్కడే తెలిపి చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.

ర్యాగింగ్‌పై ఉక్కుపాదం

ఉరవకొండ: ర్యాగింగ్‌పై ఉక్కుపాదం మోపుతామని ఉరవకొండ అర్బన్ సీఐ హరినాథ్, బీసీ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సాకేనరేష్ అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో బీసీ విద్యార్థి ఫెడరేషన్ అధ్వర్యంలో ర్యాగింగ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. హెచ్ఎంలు హనీఫ్, అనితకుమారి తదితరులు పాల్గొన్నారు.